

## న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు అభినందనీయం

మోడల్ న్యూట్రీ గార్డెన్ గా రూపొందించాలి

మిగతా 2లో





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

శనివారం 8 నవంబర్ 2025 | పేజీలు : 10




## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

### రేవంతన్న సైనికుడు మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ నవంబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని నేడు (నవంబర్ 8 ) ఉదయం 8.30 గంటలకు మహబూబ్‌నగర్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ మరియు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రేవంతన్న సైనికుడు, మాజీ రాష్ట్ర టీపీసీసీ సెక్రటరీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎం ఎస్ ఆర్) శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఎంఎల్ఏ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగనుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మండలాధ్యక్షులు, మండల నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయదలచిన వారు ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల కాంగ్రెస్ కార్యకర్తల అభిమానానికి నిదర్శనమని మారేపల్లి పేర్కొన్నారు.



మిగతా 2లో

## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు.. ఘనంగా వేడుకలు

### సామూహిక గేయాలపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా గన్ ఫౌండ్రీలోని మహబూబియా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు పొన్న ప్రభాకర్ పాల్గొన్నారు. విద్యార్థినిలతో కలిసి వందేమాతర గేయాలపన చేశారు.

## గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయి అధికారులే కీలకం

### -అదనపు కలెక్టర్ దేవసహాయం





గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు గ్రామస్థాయి అధికారులే కీలకమని, సమాచార హక్కు చట్టం, గ్రామసభల నిర్వహణపై అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుంచి మాస్టర్ ట్రైనర్ కృష్ణ గ్రామ సభల్లో పాల్గొనే గ్రామస్థాయి పనిచేసే వివిధ శాఖల అధికారులకు శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పెంట్లవెల్లి మండల నాయకులు.

కొల్లాపూర్ నవంబర్ 7 ప్రజా జ్యోతి.జూబ్లీహిల్స్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత. ఇంటింటికి ప్రచారం భాగంలో పెంట్లవెల్లి మండల



నాయకులు అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే విజయ్ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అందించిన పథకాల గురించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని మరియు జూబ్లీహిల్స్ లో హైడ్రా అనే పేరు మీద పేదల ఇండ్లను పడగొట్టి ఇక్కడ ఉన్న ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ. ఈఎన్నికల్లో ప్రజలే రేవంత్ రెడ్డి పరిపాలనకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోపడ్డాయి.కార్యక్రమంలో అల్లంపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే విజయ్. పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచ్ రాజేష్. సింగల్ విండో సొసైటీ మాజీ చైర్మన్ విజయ రామారావు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మురిపాకుల చిట్టెమ్మ సురేందర్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందుతున్న మహిళలు వృత్తిలో నైపుణ్యం పొందాలి.. జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్

నాగర్ కర్నూల్ : నవంబర్ 07 ప్రజా జ్యోతి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు పురస్క రించుకొని నాగర్ కర్నూల్ జిల్లా



కేంద్రంలోని సత్యసా యి మందిరంలో శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్టు,సత్య సాయి సేవ సమితి ద్వారా మహిళలకు ఉచితంగా ఇస్తున్న మహిళా టైలరింగ్,మగ్గం వర్క్,జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణను శుక్రవారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రత్యేకంగా పరిశీలించారు.శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ మహిళలు సామాజిక సారధికి పునాది వేయాలని,ఆర్థికంగా కుటుంబ పోషణకు సిద్ధం కావాలని,పొందుతున్న శిక్షణలలో 100% పరిపూర్ణంగా నేర్చుకొని వృత్తిలోగల నైపుణ్యతను ప్రతి ఒక్కరు పొందాలని శిక్షణ అనంతరం సమాజానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు కావాలని అన్నారు.ఈకార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వ ప్రసాద్,కమిటీ సభ్యులు బాలకృష్ణ,రంగారావు ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,శిక్షకురాలు సుమలత, పూజారి వావిలాల రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి కి మాతృవియోగం

నాగర్ కర్నూల్ : నవంబర్ 07 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి తల్లి సుభద్రమ్మ (96) మృతి చెందారు.సుభద్రమ్మ అంతక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు వారి స్వగ్రామం ఖానాపురం లో నిర్వహించనున్నట్లు దిలీపాచారి తెలిపారు.



# న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు అభినందనీయం

మహబూబ్ నగర్ నవంబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) చిన్నచింతకుంట మండలం లోని లాల్ కోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న విద్యా సంబంధిత కార్యక్రమాలను పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న న్యూట్రి గార్డెన్ ను పరిశీలించి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. మోడల్ న్యూట్రి గార్డెన్ గా రూపొందించుటకు హార్టికల్చర్ శాఖ సహకారం తీసుకోవాల్సిందిగా ఆమె సూచించారు అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఖగోళ శాస్త్ర ప్రయోగశాలను సందర్శించి ప్రయోగాంశాల గురించి విద్యార్థులు అందరికి ప్రయోగ విధానం, నైపుణ్యాలు రావాలని కోరారు మంచిగా ఏర్పాటు చేసిన ఖగోళ శాస్త్ర ప్రయోగశాల ఇన్చార్జి రాజశేఖర్ రావు ను ఆమె అభినందించారు. గణిత శాస్త్ర ప్రయోగశాలను సందర్శించి అందలి ప్రయోగాంశాల గురించి పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులు అందరికీ కూడా అందుబాటులో ఉండునట్లుగా ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ గణిత ప్రయోగ శాల మన జిల్లా లో మొదటగా లాల్కోట లో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో



సంభాషించి పాఠశాలలో అమలు అవుతున్న కార్యక్రమాలు పాఠశాలలో ప్రత్యేక బోధనా తరగతులు గురించి తెలుసుకున్నారు విద్యార్థులు శ్రద్ధగా పట్టుదలతో ఒక లక్ష్యంతో చదివి ఉన్నత విద్యాభ్యాసం చేసి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ప్రోత్సహించారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు అందుకు అనుగుణంగా కార్య చరణ చేపట్ట వలసిందిగా మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ కు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాల నిర్వహణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎల్లయ్య, మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారి పి మురళి కృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపురోగతి పరిశీలించిన కలెక్టర్ అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్దిదారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో అందంగా కట్టుకోవచ్చని చెప్పారు.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు.. ఘనంగా వేడుకలు

కొల్లాపూర్ నవంబరు 7 ప్రజా జ్యోతి. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా గన్ ఫౌండ్రీలోని మహబూబియా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు పొన్న ప్రభాకర్ పాల్గొన్నారు. విద్యార్థినిలతో కలిసి వందేమాతర గేయాలపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ వందేమాతరం సమర నినాదంలా మ్రోగించిన బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం యావత్ భారతదేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించింది స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చిన గేయం వందేమాతరం. సుజలాం సుఫలాం మలయజ శీతలాం పదాలు వినగానే ప్రతి భారతీయుడి హృదయం దేశభక్తితో ఉప్పొంగుతుంది. స్వాతంత్ర్య సంగ్రామంలో సమరయోధులకు ఊపిరిగా స్వతంత్ర భారతంలో జాతీయ గేయంగా అజరామర కీర్తిని పొందిన వందేమాతరం. అక్షర జ్వాల పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. వందే మాతరం గేయం స్వాతంత్ర్య సమరయోధులలో ధైర్యం అదే స్ఫూర్తితో విద్యార్థులు కూడా జీవితంలో సవాళ్లను ఎదుర్కొని నిలబడాలని మీరు ఉన్నత శిఖరాలకు చేరితే. అప్పుడే మీ తల్లిదండ్రులకు భారతదేశానికి పుట్టిన ఊరు సంతోషపడుతుంది తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి మీకు విద్యను అందిస్తున్నారు వారి ఆశలు కలలు నెరవేర్చాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయి అధికారులే కీలకం

నాగర్ కర్నూల్ : నవంబర్ 07ప్రజా జ్యోతి ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు ప్రతినెలా గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించి సమస్యల పరిష్కార పూర్తి బాధ్యత గ్రామ స్థాయిలో పనిచేసే అధికారులకే ఉంటుం దని అన్నారు.ఈ శిక్షణలో లైన్ డిపార్ట్ మెంట్లైన అయిన పంచాయతీరాజ్, సంక్షేమ శాఖ, నీటిపారుదల, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిశాఖ, విద్య,వైద్య శాఖల నుంచి 35 మంత్రి గ్రామస్థాయి సిబ్బంది శిక్షణ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,పి.డి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, లైన్ డిపార్ట్ మెంట్ సిబ్బంది,సహాయ కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## వాగ్దేవి కాలేజీలో వందేమాతరం గీతలాపన

**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 07:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రెండో రైల్వే గేట్స్ మీపంలో ఉన్నటువంటి శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజ్‌లో వందేమాతరం గీతాలాపన సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ.. భారత స్వతంత్ర సమరయోధుల హృదయాలలో వందేమాతరం దేశభక్తిని వెలిగించి నేటితో 150 సం"పూర్తి కాబోతుండగా 1875 లో బంకిచంద్ర చట్టార్జి రాశారు. ఆ రోజుల్లో వందేమాతరం పాట పాడుతూ దేశభక్తిని వెలిగించిన్నారు. భారత స్వతంత్రం కోసం బ్రిటిష్ వాళ్లతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి రాష్ట్ర కార్య సభ్యులు బండల వెంకటరాములు, కళాశాల కరస్పాండెంట్ మహేందర్,లెక్చలర్లు, విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గేయం 150 సంవత్సరాలు వేడుక

**నవంబర్ 07(ప్రజా జ్యోతి)**



బంకింగ్ చంద్ర చటర్జీ గారు రచించిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు వందే మాతరం గీతాన్ని ఆలపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్ శ్రీనివాస్ సునీత నిర్మల సాయి ప్రియాంక శిరీష శోభ విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## తాసిల్దార్ కార్యాలయం లో "వందేమాతరం సామూహిక గీతాలాపన

**నర్వ నవంబర్07(ప్రజా జ్యోతి )**



"వందే మాతరం" జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత నర్వ మండల కార్యాలయాలలో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ మల్లేష్, ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వందేమాతర గేయం జాతీయ సమైక్యత గౌరవాన్ని పెంపొందిస్తుంది

**అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్**



**నాగర్ కర్నూల్ నవంబర్ 7( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ గుర్తింపు భావన ఆంగ్లేయుల పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతర గీతం మాతృభూమి బలం శ్రేయస్సు దైవత్వానికి ప్రతికగా మారిందని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ పేర్కొన్నారు. 1875 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటికీ 150 ఏళ్లు పూర్తి అయ్యాయని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతకుముందు అచ్చంపేట పిఎస్ లో సీఐ గోవర్ధన్ ఎస్సై సద్దాం హుస్సేన్, పోలీస్ సిబ్బందితో తో కలిసి డిఎస్పి పల్లె శ్రీనివాస్ వందేమాతర గీతాన్ని ఆలపించారు. వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సీఐ నాగరాజు, ఎస్సై సద్దాం హుస్సేన్, ఎస్సై 2 సుధీర్, ఇందిరా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందే మాతరం పూర్తి గేయం

**గండేడ్ 07(ప్రజా జ్యోతి)**

**పల్లవి**
వందే మాతరం
వందే మాతరం

**మొదటి చరణం:**
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం! వందే మాతరం
శుభ్ర జ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం

**రెండవ చరణం:**
కోటి కోటి కంఠ కలకల నినాద కరాలే
కోటి కోటి భుజైర్ధృత ఖరకరవాలే
అబలా కేనో మా ఏత బలే?
బహుబల ధారిణీం నమామి తారిణీం
రిపుదల వారిణీం మాతరం వందే మాతరం

**మూడవ చరణం:**
తుమి విద్యా, తుమి ధర్మ
తుమి హృది, తుమి మర్మ
త్వం హి ప్రాణాః శరీరే
బాహుతే తుమి మా శక్తి
హృదయే తుమి మా భక్తి
తోమారై ప్రతిమా గడి మందిరే మందిరే
వందే మాతరం

**నాలుగవ చరణం:**
త్వం హి దుర్గా దశ ప్రహరణ ధారిణీ
కమలా కమల దళ విహారిణీ
వాణీ విద్యా దాయినీ
నమామి త్వాం
నమామి కమలాం అమలాం అతులాం
సుజలాం సుఫలాం మాతరం వందే మాతరం

**ఐదవ చరణం:**
శ్యామలాం సరళాం సుస్మితాం భూషితాం
ధరణీం భరణీం
మాతరం వందే మాతరం

**పల్లవి:**
వందేమాతరం! – మాతృమూర్తికి వందనం!

**మొదటి చరణం:**
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్య శ్యామలాం మాతరం!
వందేమాతరం!
**భావం: మంచి నీటితో, కమ్మని పండ్లతో, చల్లని దక్షిణపు గాలులతో, పచ్చని పైరులతో శోభిల్లే మాతృమూర్తికి వందనం!**

**రెండవ చరణం:**
శుభ్ర జ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్ల కుసుమిత ద్రుమ దళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం!
వందేమాతరం!
**భావం: తెల్లని వెన్నెలతో పులకించిన రాత్రులు కలిగిన, పూర్తిగా వికసించిన పువ్వులతో, చెట్ల ఆకులతో అందంగా కనిపించే, స్వచ్ఛమైన నవ్వుతో, మధురమైన మాటలతో, సుఖాన్ని, వరాలను ఇచ్చే మాతృమూర్తికి వందనం!**

**మూడవ చరణం:**
కోటి కోటి కంఠ కలకల నినాద కరాలే
కోటి కోటి భుజైర్ ధృత కర కరవాలే
అబలా కేనో మా ఏతో బలే
బహు బల ధారిణీం నమామి తారిణీం
రిపుదల వారిణీం మాతరం!
వందేమాతరం!
**భావం: కోట్ల కొలది కంఠాల గలగల ధ్వనితో నిండిన, కోట్ల కొలది చేతులలో పదునైన కరవాలాలు (ఖడ్గాలు) ధరించిన, ఇంత బలం ఉండి కూడా తల్లివి బలహీనురాలిగా ఎందుకున్నావు? గొప్ప బలాన్ని ధరించిన, రక్షించే, శత్రువుల గుంపును నిరోధించే మాతృమూర్తికి నమస్కరిస్తున్నాను!**

**నాలుగవ చరణం:**
త్వం హి విద్యా త్వం హి ధర్మ
త్వం హృది త్వం మర్మ
త్వం హి ప్రాణాః శరీరే!
బాహుతే తుమి మా శక్తి
హృదయే తుమి మా భక్తి
తోమారయి ప్రతిమా గడి మందిరే మందిరే!
వందేమాతరం!
**భావం: నీవే విద్యవు, నీవే ధర్మం. నీవే హృదయం, నీవే అంతరార్థం. శరీరంలో ప్రాణాలు నీవే! చేతులలో శక్తివి నీవే, హృదయంలో భక్తివి నీవే. నీ ప్రతిమనే గుడి గుడిలోనూ ప్రతిష్ఠించాము!**

**ఐదవ చరణం:**
త్వం హి దుర్గా దశ ప్రహరణ ధారిణీ
కమలా కమల దళ విహారిణీ
వాణీ విద్యా దాయినీ, నమామి త్వాం
నమామి కమలాం అమలాం అతులాం
సుజలాం సుఫలాం మాతరం!
వందేమాతరం!
**భావం: పది ఆయుధాలను ధరించిన దుర్గవు నీవే. కమల దళాలలో విహరించే కమల (లక్ష్మి) వూ నీవే. విద్యను ఇచ్చే వాణి (సరస్వతి) వూ నీవే. నీకు నమస్కరిస్తున్నాను. స్వచ్ఛమైన, సాటిలేని, మంచి నీటితో, మంచి పండ్లతో నిండిన మాతృమూర్తికి నమస్కరిస్తున్నాను!**

ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజలను ఉత్తేజపరిచిన ఒక ముఖ్యమైన నినాదంగా, ప్రేరణగా నిలిచింది.

**మీ.....**
**బి నర్సప్ప**
**రిటైర్డ్ టీచర్**
**సలార్ నగర్ గండిడ్**
**(మండల్)**
**మహబూబ్నగర్**



## వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



(ప్రజా జ్యోతి గండీడ్) ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద వార్వాల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల,ఫిషరీస్ ఏడి రాధా రోహిణి, ఏవో రాధమ్మ, ఏఈఓ శివలీల, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగంబర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,సీఈఓ ఆశన్న, చాకలి వెంకటేష్ రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉమెన్స్ చిల్డ్రన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన




పెబ్బేరు సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి): ఉమెన్ చిల్డ్రన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు విద్యార్థిని విద్యార్థులకు, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాల చట్టాల గురించి మోబిన్ బేగం తెలియజేశారు. పరిపూర్ణమైన వయసు రాకముందే, విద్యార్థులు ఒకరికొకరు ఆకర్షితులై ప్రేమ లంటూ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, చక్కగా చదువుకునే వయసులో మీ జీవితాలను లవ్ అంటూ అమ్మాయిల వెంట తిరుగుతూ అమ్మాయిలు అబ్బాయిల వెంట తిరుగుతూ 18 సంవత్సరాలు దాటకముందే లవ్ లో పడుతున్నారని, మీ జీవితాన్ని మీరే చేతులారా పాడు చేసుకుంటున్నారని తెలియజేశారు, విద్యార్థులు చదివిన సమయంలో విద్యను అర్జించాలని, చెడు అలవాట్లకు చెడు తిరుగులు తిరిగి జీవితం నాశనం చేసుకొని తల్లిదండ్రులకు ఇబ్బంది పెట్టరాదని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే మాకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, ఈశ్వర్, వెంకటలక్ష్మి, శిల్ప, విమలాదేవి, కరుణాకర్, బోధ నేతర సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి వసతి గృహం మోడల్ హాస్టల్‌గా మారేలా చర్యలు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 07( ప్రజ్యోతి జిల్లా ప్రతినిధి ) మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ బంగ్లా సమీపంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి వారి వసతి, ఆహారం, విద్యా సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ ప్రాంగణంలో పార్క్ మరియు చిల్డ్రన్ ప్లేయింగ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని, బీసీ వసతి గృహం పై అంతస్తులో కొత్త హాల్ నిర్మాణం కోసం అంచనా నివేదికలు వెంటనే సిద్ధం చేయాలని , మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆయన ఆదేశించారు. ఎస్సీ వసతి గృహ ప్రాంగణంలో సీసీ బెడ్ వేయాలని, వసతి గృహ పరిసరాలను శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు ఆటవిడుపు, భద్రత, ఆరోగ్యకర వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన చెప్పారు. హాస్టల్ విద్యార్థినులకు త్వరలోనే ఆధునిక లైబ్రరీ ఏర్పాటు చేసి విద్యార్థులకు అత్యుత్తమ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. "నియోజకవర్గం లోని ప్రతి వసతి గృహాన్ని మోడల్ హాస్టల్‌గా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని" ఆయన స్పష్టం చేశారు. తరువాత ప్రభుత్వ పోలీసు లైన్ పాఠశాలలో జరుగుతున్న శతశాతం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. శతశాతం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలి






నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 06 ప్రజా జ్యోతి విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు కళా రంగాల లోనూ రాణించి ప్రతిభ చాటాలని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ (పోలేపల్లి) గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక / సైన్స్ మేళా నిర్వహించారు. ముందుగా వందేమాతర గీతం 150 వ వార్షికోత్సవం పురస్కరిరుకుని అందరూ సామూహిక వందే మాతరం గీతాన్ని ఆలపించారు. తర్వాత స్వామి వివేకానంద చిత్ర పటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీ .వై.ఎస్. ఓ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన డీ పీ ఆర్ వో రషీద్ మాట్లాడుతూ.. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా వెంకటేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వచ్చారని, ఓ వైపు విద్యార్థులను క్రీడా రంగాలలో ప్రోత్సహిస్తూనే మరో వైపు యువ కళాకారులను ఎంపిక చేసి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని వారు ప్రతిభ చాటేలా తర్ఫీదు ఇస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. వక్త నారాయణరెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కుటుంబాలన్నీ రైతు కుటుంబాలేనని, అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదవాలని, చదువుతోపాటు ఇలాంటి కళా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. దేశం ముందు, కుటుంబం తర్వాత అనే నైజంతో నేటి యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఏవీ లేవని, కానీ ప్రస్తుతం చదువు, ఆటలు, కళలు ఇలా ఎన్నో అంశాలు నేర్చుకునే అవకాశం నేటి విద్యార్థులకు ఉందని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులు అని ఆయన కొనియాడారు. వివేకానందుడు అంటే వివేకం ఆనందం కలిసిన యువకుడు అని చెబుతూ.. వివేకం ఉంటేనే ఆనందం వస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి సైన్స్ మేళా, కళాకారుల ఎంపిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభ చాటాలని సూచించారు. విద్యార్థుల పరంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటికీ తమ ఉపాధ్యాయ సంఘం తరపున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు నృత్యం, చిత్రలేఖనం, వ్యాసరచన, సైన్స్ ఫెయిర్ ఎంపిక పోటీలను నిర్వహించగా పోటీలలో పాల్గొన్న జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ అంశాలలో చక్కటి ప్రతిభ కనబర్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ హెచ్ ఎం ల సంఘం అధ్యక్షులు నిజాముద్దీన్, తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ,బాల కేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, ఫర్విన్ బేగం, అనంత సేన, అక్తర్ పాషా, మౌలానా, న్యాయ నిర్ణేతలు సంగ నర్సింహులు, నర్సప్ప, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు కొత్త విషయాలు నేర్చుకోవాలి



మహబూబ్ నగర్ నవంబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మూసాపేట్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడిన ఆయన, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రత్యక్షంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహం, తరగతి గదులు, ఆహార నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు.విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా పాఠాలు చదవాలని, కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఎల్లప్పుడూ ఆసక్తి చూపాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్య క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెంచుకోవాలని ఆయన సూచించారు.

## వివాహ వేడుకల్లో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు



చిన్నంబావి మండలం నవంబర్ 7 ప్రజాజ్యోతిచిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో ఘనంగా జరిగిన మహేష్%-%మాధురి ల వివాహ వేడుకలో రెండు పార్టీల నాయకులు స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొన్నారు.నూతన వధూ వరులను ఆశీర్వదించారు.వరుడి తల్లిదండ్రులు అలివేల ఆంజనేయులు మరియు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కానుగల రాజు ఆహ్వానం మేరకు ఈ వేడుకకు హాజరైన బిజెపి నాయకులు తగరం బాలకిష్టయ్య, తగరం హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, తగరం మద్దిలేటి, తగరం ఉగ్ర నరసింహులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఇక బిఆర్ఎస్ నాయకులు కత్తి నరసింహ, తగరం ఆటో కురుమయ్య, తగరం కురుమయ్య, వడ్డేమన్ రామకృష్ణుడు, ఎస్ కురుమయ్య, వడ్డేమన్ గోపాల్, తగరం గోపాలకృష్ణ, తగరం డ్రైవర్ కురుమయ్య తదితరులు కూడా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



నర్వ.నవంబర్7(ప్రజాజ్యోతి) నర్వ గ్రామానికి చెందిన మ్యాతరి దాసు 45ను ఇదే గ్రామానికి చెందిన రైతు పత్తి చేను పొలంలో కూలీలకు వెంట ఉంటూ వాళ్ళకి నీళ్లు అందిస్తూ పత్తి సంచులు నింపేందుకు కూలి పనికి తోలుకపోయారు, పొలంలో పనిచేస్తున్న కూలీలకు నీళ్లు తేవాలని పక్క పొలం బోరు నుండి బిందెలతో నీళ్లు తీసుకొస్తుండగా పాము కాటు వేయడం జరిగింది దీంతో మేతరి దాసు నడుచుకుంటూ ఊర్లోకి వస్తుండగా ఎదురుగా వెళ్ళిన తన కుమారులు బైకుపై ఎక్కించుకొని ఊర్లో నాటు వైద్యుని వద్దకు వెళ్ళగా అక్కడ హాస్పిటల్ తీసుకెళ్లా లని సూచించడంతో నర్వ ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ పాము కాట్ ఇంజక్షన్ వేసి మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్లకు రెఫర్ చేశారు, అక్కడినుండి అంబులెన్స్ లో మహబూబ్నగర్ పెద్దస పత్రికి తీసుకెళ్తుండగా అప్పటికే విషం పాకి అపస్మారక స్థితిలో జారుకున్నాడు, ఆసుపత్రిలో వైద్యులకు చూపించగా మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారని తెలిసింది, మృతునికి భార్య సుగుణమ్మ ముగ్గురు మగ పిల్లలు ఒక ఆడపిల్ల సంతానము.

# కోస్గి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్07 :నారాయణ పేట జిల్లా కోస్గి సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు, బాలుర వసతి గృహాలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్( హైదరాబాద్) ఎస్. సుబ్బ లక్ష్మి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోస్గి బాలికల వసతి గృహంలో వంటగదిని, నిత్యాసర సరకులను, మరుగు దొడ్లు,స్నానపు గదులను పరిశీలించారు. తర్వాత గుండుమల్ లోని బాలుర వసతి గృహాన్ని కూడా ఆమె సందర్శించి పరిశీలన చేశారు. అనంతరం ఆమె నారాయణ పేట కలెక్టరేట్ లో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ లక్ష్మి మాట్లాడుతూ..పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్కు సంబంధించి విద్యార్థుల బ్యాంక్ ఖాతాల సీడింగ్ను సంబంధిత కళాశాలలకు డబ్ల్యూహెచ్ఓ లను వినియోగించడం ద్వారా, బ్యాంకు ఖాతాల సీడింగ్ మరియు ఆధార్ సీడింగ్లను త్వరగా మరియు ఖచ్చితంగా చేయడానికి ఫాలో అప్ చేయాలని నారాయణపేట జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ ను ఆదేశించారు. అలాగే ప్రీమెట్రిక్ హాస్టళ్లకు సంబంధించి స్కాలర్షిప్ల మంజూరు కోసం హాస్టళ్లకు మ్యాప్ చేసిన ప్రీమెట్రిక్ విద్యార్థుల లక్ష్యాన్ని సంబంధిత పాఠశాల లకు హెచ్ డబ్ల్యుఓ లను నియమించడం ద్వారా పూర్తి చేయాలని సూచించారు. ఈపాస్ లాగిన్లో విద్యార్థుల పునరుద్ధరణకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కోస్గి బాలికల హాస్టల్లో టాయిలెట్ల మరమ్మతులు మరియు విద్యుత్ వైరింగ్కు సంబంధించిన చిన్న పనులకు సంబంధించిన మరమ్మతు పనులను చేపట్టాలని అబ్దుల్ ఖలీల్ కు తెలిపారు. కళాశాల విద్యార్థుల డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని, విద్యుత్, టాయిలెట్లు మరియు ఇతర పనులతో సహా అన్ని హాస్టళ్ల మరమ్మతులకు సంబంధించిన పూర్తి అంచనాలను విడిగా అందిస్తే తద్వారా పనులు చేపట్టడానికి,కలెక్టర్కు పరిపాలనా అనుమతులు అందేలా చూసుకోవడానికి 2005- 26 గాను అవసరమైన అంశాలను గుర్తించడం ద్వారా వస్తువుల కోసం డీ పీ సీ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వసతి గృహ వార్డెన్లు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన 108ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ పత్రం అందజేసిన జీవీకే సంస్థ అధికారులు



నారాయణపేట నియోజక వర్గం ప్రతినిధి సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) నారాయణ పేట జిల్లా జీవీకే ఈఎంఆర్ఐ 108 సేవల్లో విధి నిర్వాహణ లో ప్రమాదానికి గురై మరణించిన అభంగాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషి యన్గా విధులు నిర్వర్తిస్తూ శ్రీనివాస్ గారు 2024 మే 5న రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 మే 8న దురదృష్టవశాత్తు మరణించారు.మృతుడి కుటుంబానికి ఇప్పటికే జీవీకే కంపెనీ తరపున 11 లక్షల పరిహారం అందజేయబడింది.108 అంబులెన్స్ సర్వీస్ ల స్టేట్ హెడ్ శ్రీ బి. సుధాకర్ గారు, హెచ్ఆర్ హెడ్ శ్రీ కిరణ్ కిషోర్ గారి ఆదేశాల మేరకు, హెచ్ఆర్ విభాగం తరపున శ్రీ రవీందర్ గారు హైదరాబాద్ ఈఎస్ఐ కార్యాలయాన్ని సంప్రదించి, మృతుడి భార్య, తల్లి మరియు ఇద్దరు పిల్లలకు ప్రతినెల పెన్షన్ అందే విధంగా చర్యలు చేపట్టారు.ఈ రోజు చిక్కడపల్లి బ్రాంచ్ ఈఎస్ఐ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీ బాల సూరి ఆధ్వర్యంలో, మృతుడి భార్య శ్రీమతి కురుమమ్మ, తల్లి బసమ్మ మరియు పిల్లల సమక్షంలో పెన్షన్ సర్టిఫికేట్ను అందజేయడం జరిగింది.నవంబర్ నెల నుండి కుటుంబ సభ్యులైన నలుగురికి ఈఎస్ఐ తరపున ప్రతినెలపెన్షన్అందజేయబడుతుంది. కుటుంబ సభ్యులకు పింఛన్ కోసం కృషి చేసిన స్టేట్ హెడ్ బి. సుధాకర్ గారికి, హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ గారికి, హెచ్ఆర్ రవీందర్ గారికి, ప్రోగ్రామ్ మేనేజర్ రవి గారికి, ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్ గారికి కుటుంబ సభ్యులు మరియు 108 ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ భూములపై ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ నవంబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ప్రభుత్వం కేటాయించిన భూములు ఆక్రమణలకు గురి కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ విజయేంద్ర బోయి వివిధ శాఖల అధికారులతో కలిసి మహబూబ్నగర్ పట్టణంలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో సర్వే నంబర్లు 247, 250లలో ఉన్న ఎస్.సి. కార్పొరేషన్కు కేటాయించిన 5 ఎకరాలు 30 గుంటల భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ భూమిని హాస్టల్ నిర్మాణం కోసం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు అప్పగించారు.దీనిపై స్పందించిన కలెక్టర్ విజయేంద్ర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీఓ నవీన్, అర్బన్ తహసీల్దార్ ఘన్సీరాం, ఎస్.సి. కార్పొరేషన్ ఇన్ఛార్జ్ ఈడీ వెంకటరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి సునీత, మున్సిపల్, సర్వే, ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి భూమిని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సర్వే చేసి హద్దులు స్పష్టంగా నిర్ణయించాలని, భూమి రక్షణ కోసం షెడ్యూల్డ్ కులాల శాఖ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, ఇప్పటికే ఉన్న ఆక్రమణలను గుర్తించి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో లలిత పారాయణ పఠనం



నాగర్ కర్నూల్: ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో కార్తీక శుక్రవారం సామూహిక లలిత సహస్రనామ పారాయణం,మణిద్వీప వర్ణన పారాయణ పఠనం మహిళా భక్తులచే భక్తిశ్రద్ధలతో నిర్వహించి నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ శర్మ తెలిపారు. మహిళా భక్తులచే లలితా సహస్రనామాలు, మణిద్వీప వర్ణన, లింగాష్టకం, పారాయణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారాయణ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రజా పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తం

### గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి
### సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పి రామకృష్ణ



**దామరగిద్ద నవంబర్ 7(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజా పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని శుక్రవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై మురికి నీరు వచ్చి పాకర పేరుకు పోవడంతో చిన్న పిల్లలు వృద్ధులు ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాలలో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని తెలిపారు. రోడ్లపై మురుగు నీరు రోజుల తరబడి నిల్వ ఉండటం వల్ల దుర్వాసన వస్తూ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. వాహనదారులు పాదచారులు జారీపడి గాయాలవలవుతున్నారని అన్నారు. ప్రధానంగా ఉడ్మల్ గిద్ద గ్రామంలో బీసీ ఎస్సీ కాలనీలో మనుషులు కనీసం నడవడానికి ఇబ్బందికారంగా ఉన్నదని అన్నారు. తక్షణమే ఎంపీడీఓ సాయిలక్ష్మీ స్పందించి గ్రామాలలో శాశ్వత పరిష్కారం కోసం సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చెయ్యాలని కోరారు. పై సమస్యలు పరిష్కారం చెయ్యనియెడల సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ప్రగతిశీల యువజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు విద్యార్థులు ప్రజలందరితో కలిసి కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడీవో సాయి లక్ష్మికి అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ప్రగతిశీల యువజన సంఘం నాయకులు మధు రాజు శంకర్ శ్రీహరి నిర్గుణ రమేష్ నవీన్ నితిన్ నర్సప్ప గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శతాబ్ది 100ఉత్సవాలను జయప్రదం చేద్దాం

### జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.ఎం.డి.ఫయాజ్



**కొల్లాపూర్ నవంబరు 7 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమావేశం సిపిఐ శతాబ్ది 100 ఉత్సవాలను జయప్రదం చేద్దాం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ. భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ పురుడు పోసుకుని డిసెంబర్ 26 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తికావస్తది జిల్లా కార్యదర్శి ఫయాజ్ భారతదేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని ఆ రోజుల్లోనే సిపిఐ బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ ఆ రోజుల్లో బ్రిటిష్ ప్రభుత్వం సిపిఐ పార్టీ పై నిషేధం విధించిన సిపిఐ నాయకులు జై లలో అజ్ఞాతవాసాల్లో ఉండి కూడా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో సిపిఐ కీలక పాత్ర పోషించి ఈ పోరాటంలో 4500 మంది ప్రాణాలు కోల్పోవడం ఇంతమంది ప్రాణాలు కోల్పోయిన తెలంగాణను నైజాం నవాబు నుండి విముక్తి చేసుకొని భారతదేశంలో విలీనం చేసుకోవడం పోరాట ఫలితంగా దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో ముందుకెళ్లిన భారత కమ్యూనిస్టు పార్టీ 10 లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచినటువంటి ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిసెంబర్ 26న లక్షలాది మందితో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు మండల మొలచింతలపల్లి శాఖ కార్యదర్శి జంగం శివుడు సింగోటం శాఖా కార్యదర్శి చంద్రయ్య తిర్నాంపల్లి శాఖ కార్యదర్శి వెంకటస్వామి రామకృష్ణ శివ మరియు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతకు చిత్తడి నేలల సంరక్షణ కీలకం



**మహబూబ్ నగర్ ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల దృష్ట్యా చిత్తడి నేలల సంరక్షణ అత్యంత కీలకం అని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా వెట్ల్యాండ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, "సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం అత్యవసరం" అన్నారు. జిల్లాలోని అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోపు చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎంపిక చేసిన చెరువులపై సమగ్ర సర్వే నిర్వహించి, భౌగోళిక సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి క్షేత్ర ధృవీకరణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన చిత్తడి నేలల పరిధిలో ఎటువంటి నిర్మాణాలు, మానవ జోక్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, "చిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతకు కీలకమైన జీవవ్యవస్థలు. ఇవి వర్షపు నీటిని నిల్వ ఉంచి భూగర్భ జలాలను పునరుద్ధరించడంలో, వన్యప్రాణులకు నివాస స్థలాలుగా పనిచేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వాటి స్వరూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, డి.ఆర్.డి.ఓ నరసింహులు, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మత్స్య శాఖ అధికారిణి రాధా రోహిణి, డీపీఓ నిఖిల తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

### నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి వెంకటరమణ



**కొల్లాపూర్ నవంబర్ 7 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం లోని గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని విద్యార్థుల ప్రతిభను తనిఖీ చేసిన నాగర్ కర్నూల్ జిల్లా విద్యా అధికారి వెంకటరమణ. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు రెగ్యులర్ గా కళాశాలకి హాజరు అవ్వాలి ఉత్తీర్ణత శాతాన్ని విద్యార్థులు పెంచుకోవాలి అదేవిధంగా బోధన సిబ్బందితో మాట్లాడుతూ రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సిలబస్ ను త్వరగా పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించి తమ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి. కార్యక్రమంలో. రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు సూరగొని శ్రీనివాస్ గౌడ్ ,నోడల్ ఆఫీస్ సూపరిడెంట్ నిరంజన్. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషి మాత దేవాలయ అభివృద్ధికి 50 వేల విరాళం అందజేత



**నాగర్ కర్నూల్:నవంబర్ 07ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీ రోడ్ నెంబర్ 2 లో గల సంతోషిమాత దేవాలయ అభివృద్ధికి కార్తిక శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన టాక్స్ కన్సల్టెంట్, వ్యాపారి గాజుల సురేష్, స్వాతి దంపతులు సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలు అందజేశారని ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్ శర్మ తెలిపారు.కార్తీక మాసం సందర్భంగా ఆంజనేయస్వామి, రామాలయం, సంతోషిమాత దేవాలయానికి కార్తిక దీపారాధనకు సరిపోను నువ్వుల నూనె డబ్బాలను అదే కాలనీకి చెందిన బ్యాంక్ రిటైర్డ్అధికారి విజయలక్ష్మి అందజేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాగ్యమ్మ, శివకుమార్, రాజేశ్వరి, మొల్గర వేణు గోపాలరావు, నరసింహారావు, జీయర్, శ్రీనిధి పాల్గొన్నారు.

# రేపు సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచ్



**కొల్లాపూర్ నవంబర్ 7 ప్రజా జ్యోతి.** సోమశిల నుంచి శ్రీశైలానికి తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు 80 మంది టూరిస్టులతో సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచ్ ప్రయాణం. ఇట్టి విషయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు లాంచ్ టూరిస్టులతో శ్రీశైలానికి బయలుదేరుతుంది అన్న విషయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ అధికారి మాట్లాడుతూ. లాంచీలో ప్రయాణికులకు కృష్ణమ్మ అలలు తాకి చుట్టుపక్కల ప్రకృతి అందాలను వాతావరణం చూడవలసిన అందాలు గట్లు గుట్టల మధ్యలో పెద్ద పెద్ద రాతి బండలు స్వరంగాలు పెద్ద పెద్ద చెట్లు వాటిని తిలకిస్తూ శ్రీశైలానికి టూరిస్టులు ప్రయాణం.